# భద్రాచలంలో..

# ‘ఒయాసిస్ జనని యాత్ర’

## - సంతానోత్పత్తిపై అవగాహన.. ఉచిత పరీక్షలు





**భద్రాచలం, జూన్ 1 (మన వెలుగు ప్రతినిధి):** సంతానోత్పత్తి సమస్యలపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు ఒయాసిస్ ఫెర్టిలిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ‘ఒయాసిస్ జనని యాత్ర’ సోమవారం భద్రాచలానికి చేరుకుంది. దేశవ్యాప్తంగా కొనసాగుతున్న ఈ అవగాహన యాత్ర ద్వారా ప్రజలకు నిపుణుల సలహాలు, ఉచిత సంతానోత్పత్తి పరీక్షలు, శాస్త్రీయ మార్గదర్శకత్వాన్ని అందిస్తున్నారు. ఈ కార్యక్రమానికి భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్‌రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాధా హాస్పిటల్స్ ప్రెగ్నెన్సీ ఒ ఉమెన్ కేర్ కన్సల్టెంట్ డాక్టర్ అలీనా శాంతి కె, రాధా హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ రాజేష్ సనపాల తదితరులు పాల్గొన్నారు. సమాజంలో సంతానోత్పత్తి ఆరోగ్యంపై అవగాహన పెంచడంలో ఒయాసిస్ ఫెర్టిలిటీ చేస్తున్న కృషిని వారు అభినందించారు. జీవనశైలి మార్పులు, ఆలస్యంగా సంతానం కోసం ప్రయత్నించడం, సరైన అవగాహన లేకపోవడం వల్ల సంతానలేమి సమస్యలు పెరుగుతున్నాయని వైద్య నిపుణులు తెలిపారు. ఈ నేపథ్యంలో జనని యాత్ర బస్సు ద్వారా ఉచిత సంతానోత్పత్తి సంప్రదింపులు, **AMH** మరియు హిమోగ్లోబిన్ పరీక్షలు, ఉచిత వీర్యకణాల విశ్లేషణ సేవలను అందిస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్‌రావు మాట్లాడుతూ.. ప్రజల్లో సంతానోత్పత్తి ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడం అవసరమన్నారు. శాస్త్రీయ దృక్పథంతో గ్రామీణ ప్రాంతాల ప్రజలకు వైద్య సేవలు చేరవేయడం అభినందనీయమన్నారు. ఒయాసిస్ ఫెర్టిలిటీ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ దుర్గా జి.రావు మాట్లాడుతూ.. సంతానోత్పత్తి సమస్యలపై సకాలంలో అవగాహన కల్పించడం ఎంతో ముఖ్యమన్నారు. ఒయాసిస్ ఫెర్టిలిటీ సీఈఓ పుష్కరాజ్ షెనాయ్ మాట్లాడుతూ.. దంపతులకు నిపుణుల సలహాలు, ప్రాథమిక పరీక్షలు అందుబాటులోకి తీసుకురావడమే యాత్ర లక్ష్యమన్నారు. ఒయాసిస్ ఫెర్టిలిటీ కన్సల్టెంట్ ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ డాక్టర్ శిరీష కరుపోతుల మాట్లాడుతూ.. ఈ యాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు. రాధా హాస్పిటల్స్ కన్సల్టెంట్ డాక్టర్ అలీనా శాంతి కె మాట్లాడుతూ.. సంతానోత్పత్తి ఆరోగ్య సేవలను మరింత మందికి చేరవేయడంలో ఈ యాత్ర ఉపయోగపడుతుందన్నారు. భద్రాచలం తర్వాత కొత్తగూడెం, కోదాడ, సత్తుపల్లి ప్రాంతాల్లో జనని యాత్ర కొనసాగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.






